వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మార్చి 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

ఈ విడతలో నలుగురికి అవకాశం?

శ్రీహరి ముదిరాజ్, రాజగోపాల్‌రెడ్డి, వివేక్, సుదర్శన్‌రెడ్డి పేర్ల పరిశీలన!

ఆరు పదవులను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీలకు చోటు

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకంతోపాటు, అందులో చిక్కుకున్న కార్మికులను వెలికితీసేందుకు డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానాన్ని అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనికి సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నుంచి సత్వర అనుమతులకు ప్రయత్నించాలని నీటిపారుదల శాఖను ఆదే శించింది. ఏఎంఆర్ ప్రాజెక్టులో భాగంగా శ్రీశైలం జలాశయం నుంచి నీటిని 43.93 కి.మీల సొరంగ మార్గంలో తరలించి లింక్ కాల్వ ద్వారా డిండి జలాశయంలోకి పోయాల్సి ఉంది. సొరంగాన్ని రెండు టన్నెల్ బోర్ మెషీన్ల (టీబీఎం) సహాయంతో రెండు వైపులా (ఇన్‌లెట్, అవుట్‌లెట్) నుంచి తవ్వుకుంటూ పోతున్నారు. శ్రీశైలం జలాశయ ఇన్‌లెట్ నుంచి 13.93 కి.మీల పనులు పూర్తి కాగా,అవతలి వైపు నుంచి మరో 20.43 కి.మీల మేర తవ్వకాలు పూర్తయ్యాయి. మధ్యలో 9.55 కి.మీల మేర సొరంగం తవ్వకాలు జరగాల్సి ఉంది. ఇకపై టీబీఎంతో రెండు వైపులా తవ్వకాలను విరమించుకొని ప్రత్యామ్నాయంగా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానాన్ని అనుసరించనున్నారు. రెండు వైపుల నుంచి సొరంగాన్ని నేరుగా అనుసంధానం చేసేందుకు ఇప్పటి వరకు తవ్వకాలు జరిగాయి. ఇకపై నేరుగా తవ్వకాలను కొనసాగించరు. రెండు వైపులా తవ్వకాలు ఆగిపోయిన చివర పక్కభాగం నుంచి డ్రిలింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలు జరుపుకుంటూపోయి రెండు చివరలను అనుసంధానం చేస్తారు దీంతో కిలోమీటర్ వరకు సొరంగం పొడవు పెరిగే అవకాశముంది. రెండు టీబీఎంలను

మిగతా 2లో

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు

ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు

హైదరాబాద్: మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం

మిగతా 2లో

అసెంబ్లీకి జగదీశ్‌రెడ్డి

తన సస్పెన్షన్‌పై బులెటిన్ ఇవ్వాలని స్పీకర్‌కు వినతిపత్రం

కోర్టుకు పోతాననే భయంతోనే బులెటిన్ ఇవ్వడం లేదన్న ఎమ్మెల్యే

హైదరాబాద్: బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా తనపై విధించిన సస్పెన్షన్‌కు సంబంధించిన అధికారిక బులెటిన్ ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి సోమవారం స్పీకర్ చాంబర్‌లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను జగదీశ్‌రెడ్డి కలిశారు. తనను అన్యాయంగా, ఏకపక్షంగా సభ నుంచి సస్పెండ్ చేశారని, ఇప్పటికైనా తన సస్పెన్షన్‌పై బులెటిన్ విడుదల చేయడంతోపాటు అసెంబ్లీ వెబ్‌సైట్‌లో పెట్టాలని స్పీకర్‌కు అందజేసిన లేఖలో జగదీశ్‌రెడ్డి కోరారు. కాగా అసెంబ్లీ లాబీలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష చాంబర్‌కు వచ్చిన జగదీశ్‌రెడ్డిని సభ ఆవరణ నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కరుణాకర్ కోరారు. తనను సస్పెన్షన్ చేసినట్టు బులెటిన్ చూపిస్తే బయటకు వెళతానని జగదీశ్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తాను అసెంబ్లీకి రావడంపై ఎలాంటి ఆంక్షలు లేవని పేర్కొన్నారు. సాయంత్రం మూడు గంటలకు బీఆర్ఎస్ శాసనసభాపక్షం కార్యాలయంలోనే జగదీశ్‌రెడ్డి గడిపారు. అసెంబ్లీ ఇష్టారాజ్యంగా నడుస్తోంది: రాజ్యాంగ విలువ లు, నిబంధనలు లేకుండా అసెంబ్లీ ఇష్టారాజ్యంగా నడుస్తోందని జగదీశ్‌రెడ్డి అ న్నారు. అసెంబ్లీ లాబీలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'నన్ను అసెంబ్లీ సమావేశాల నుంచి ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ కారణాలు, ఆ ధారాలు చూపడం లేదు. మందబలంతో సభ నడుపుతామంటే కుదరదు. కోర్టు కు వెళతాననే భయంతోనే నా సస్పెన్షన్‌కు సంబంధించిన బులెటిన్ విడుదల చేయడం లేదు. సభ్యులు వేసే ప్రశ్నలకు జవాబులు చెప్పలేక ఏకంగా ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తున్నారు. నల్లగొండ జిల్లా మంత్రులు గంట ప్రయాణానికి

మిగతా 2లో

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు

రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

హైదరాబాద్: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం

మిగతా 2లో

బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

హైదరాబాద్: ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల

మిగతా 2లో

వేగంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

ఈ నెల 31లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ

భూభారతి అమల్లోకి వచ్చాక భూముల మార్కెట్ విలువ పెంపు

రాష్ట్రవ్యాప్తంగా ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

ఇంటర్ విద్యార్హతతో వీఆర్ఏ, వీఆర్వోలకు జీపీవోలుగా అవకాశం

మీడియాతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

అధికార విధులకు దూరంగా జస్టిస్‌వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి24 : అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు,

(మిగతా 2వ పేజీలో)

ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

::: జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

మొదటి పేజీ తరువాయి

సొరంగంలో ఇప్పుడున్న ప్రాంతంలోనే సమాధి చేస్తారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన కార్మికులను వెలికితీసేందుకు జరుగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమీక్షలో మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

సహాయక చర్యలు కొనసాగించండి

కార్మికులను వెలికితీసేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలను ఏప్రిల్ 10లోగా ముగించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్‌ను ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్‌ను ఆదేశించారు. నెలరోజులుగా ప్రమాద స్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని విపత్తుల నిర్వహణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అర్వింద్‌కుమార్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా ముఖ్యమంత్రికి వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ కళ్లకు కట్టేలా ప్రమాదం జరిగిన రోజు నుంచి, ఇప్పుడున్న పరిస్థితులపై ఫొటోలతో సహా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాదకర జోన్ ఉన్నట్టు గుర్తించామన్నారు. జీఎస్ఐ, ఎన్జీఆర్ఐ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం..అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు.

అవసరమైన అనుమతులు తీసుకోవాలి

ప్రమాదానికి గురైన కార్మికుల ఆచూకీ కనుక్కునేందుకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ ఆపద సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలడంతో ఎనిమిది మంది కార్మికులు గల్లంతు కాగా, వీరిలో గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహాన్ని మార్చి 9న వెలికితీశారు. మిగతా కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ కొనసాగించాలని, అవసరమైన అన్ని ప్రత్యామ్నాయాలను అనుసరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన అనుమతులు తీసుకోవాలి

కార్మికుల ఆచూకీ కనుక్కునేందుకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ఆపద సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడంతో ఎనిమిది మంది కార్మికులు గల్లంతు కాగా, వారిలో గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహాన్ని మార్చి 9న వెలికితీశారు. మిగతా కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ కొనసాగించాలని, అవసరమైన అన్ని ప్రత్యామ్నాయాలను అనుసరించాలని సీఎం చెప్పారు. తెలంగాణ,ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

తెలంగాణకు సంబంధించిన అన్ని విషయాలపై పార్టీ పెద్దలు సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలను రాహుల్‌గాంధీ తెలుసుకున్నారు. వాటితో ఎందరు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ విద్యార్థులకు లాభం జరుగుతుందని, ఎన్ని లక్షల మందికి ప్రవేశం లభిస్తుందని అడిగారు. వీటితోపాటు క్యాబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం ఏర్పాటు, వివిధ కార్పొరేషన్ పదవుల భర్తీపై నా చర్చ జరిగింది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. ప్రస్తుత విస్తరణలో నలుగురికి అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. వీటితోపాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు. సోమవారం సాయంత్రం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్ అంతర్జాతీయ సదస్సు'పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం. ఆరుగురికి చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి... రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

గత హామీలు... సామాజిక సమీకరణాలు

విస్తరించనున్న మంత్రి పదవులకు నేతలను ఎంపిక చేసే అంశంపై.... ఎన్నికల సమయంలో పార్టీలో చేరికలప్పుడు ఇచ్చిన హామీలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుతం ఉన్న జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై రాష్ట్ర ముఖ్యనేతలందరి అభిప్రాయాలను తీసుకుని లోతుగా చర్చించినట్లు తెలిసింది. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దాంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలోనూ విస్తృతంగా చర్చ జరిగింది. తిరిగి పార్టీలో చేరేటప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఆయనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తోంది. చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. ఈయనకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరినట్లు సమాచారం. ఒకవేళ క్యాబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్‌సాగర్‌రావు తదితరుల పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉప సభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చీఫ్ విప్ పదవికి ఆదిశ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం... కోర్ కమిటీతో చర్చించి తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, త్వరలో కొత్తవారితో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

పీసీసీ కూర్పుపైనా చర్చ: మహేశ్‌కుమార్‌గౌడ్

తమ పార్టీ పెద్దలతో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో గంటకుపైగా చర్చించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ అంశం ఏడాదికిపైగా సాగడానికి కారణమేంటని, ఏకాభిప్రాయం కుదరలేదా... అన్న విలేకర్ల ప్రశ్నలకు బదులిస్తూ "వారు అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారు. త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశిస్తున్నాం" అని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

అసెంబ్లీకి జగదీశ్‌రెడ్డి

కూడా హెలికాప్టర్లను వాడుతున్నారు. జాన్‌పాడ్‌లో జరిగిన దావత్‌కు కూడా మాజీమంత్రి జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారు'అని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా తయారైందని..అసలు ఏం జరుగుతుందో ముఖ్యమంత్రికే స్పష్టత లేక అయోమయంలో ఉన్నట్టు కనిపిస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శాసనసభలో పద్దులపై చర్చలో భాగంగా సోమవారం రాత్రి ఆయన మాట్లాడారు. అసలు రాష్ట్రం మొత్తం అప్పులెన్ని.. వాటిపై చెల్లిస్తున్న వడ్డీ ఎంత.. కొత్తగా తెస్తున్న అప్పు ఎంత ? లాంటి వివరాలేవీ తెలపటం లేదని విమర్శించారు.

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

బోగీలో ఒంటరి యువతిపై అత్యారానికి యత్నం

ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

హైదరాబాద్,మార్చి24 : సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

::: జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 24 : భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

వేగంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

హైదరాబాద్: అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ వేగంగా జరుగుతోందని, ఈ నెల 31వ తేదీలోపు రుసుం చెల్లించేవారికి 25 శాతం రాయితీని అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పుడు కాకుండా.. ఇంటి నిర్మాణం సమయంలో ఎల్ఆర్ఎస్ తీసుకోవాలంటే 100 శాతం చెల్లించాల్సి ఉంటుందనే విషయాన్ని భూ యజమానులు గుర్తించాలని సూచించారు. సోమవారం శాసనసభలోని తన ఛాంబర్‌లో పొంగులేటి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. "ఎల్ఆర్ఎస్ పూర్తి చేయకుండా గత ప్రభుత్వం పక్కనపెట్టింది. ప్రజాప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తి చేయడానికి సంకల్పించింది. రుసుం తీసుకోబోమని మేం ఎక్కడా చెప్పలేదు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకుంటే భవిష్యత్‌లో భవన నిర్మాణాలు, రిజిస్ట్రేషన్ల సందర్భంగా సమస్యలుండవు. క్రమబద్ధీకరణ చేయించుకునే వారి నుంచి మంచి స్పందన వస్తోంది. పురపాలకశాఖ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తిచేస్తుంది. రిజిస్ట్రేషన్ల శాఖకు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లేదా జిల్లా కలెక్టర్ల నుంచి ఎల్ఆర్ఎస్ సర్టిఫికెట్ పొందొచ్చు. గతంలోని లేఅవుట్లలో 10శాతం రిజిస్ట్రేషన్ పూర్తయితే మిగిలినవి క్రమబద్ధీకరణ అవుతాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో భూములు, స్థలాల బహిరంగ ధర, మార్కెట్ విలువల మధ్య హెచ్చు తగ్గులు ఉన్నాయి. వీటిని సవరిస్తాం. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక మార్కెట్ విలువ పెంపు ఉంటుంది. వచ్చేనెలలో కొత్త చట్టం, భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ ప్రక్రియలపై ప్రకటన చేస్తాం. ఎల్ఆర్ఎస్ కానిచోట్ల సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడుతూ సస్పెండవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. ఉగాది నుంచి పైలట్ పద్ధతిలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ పద్ధతిలో నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చేలా సేవలు అందుబాటులోకి తేనున్నాం. భూములు, స్థలాల రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ తప్పనిసరి చేయనున్నాం. దీనివల్ల క్రమేపీ ప్రతి భూమి సర్వే పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్‌కు రాని వాళ్లు భూమిని లేదా స్థలాన్ని సర్వే చేయించుకోవాల నుకుంటే ప్రభుత్వం సహకరిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆరువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తాం. భారాస ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు స్వీకరించి వదిలేసింది. 12 లక్షల దరఖాస్తుల్లో చాలావరకు కలెక్టర్లు తిరస్కరించారు. మా ప్రభుత్వం కొత్త దరఖాస్తులు స్వీకరించదు. గతంలో తిరస్కరణకు గురైన వారిలో అర్హులుంటే వారు కొత్త చట్టం అమల్లోకి వచ్చాక అప్పిలేట్ అథారిటీ వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హుల సాదాబైనామాలను క్రమబద్ధీకరిస్తాం. గ్రామ పరిపాలన అధికారుల(జీపీవో) పోస్టులకు మూడు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తాం. పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలలో ఇంటర్ విద్యార్హత ఉన్న వారిలో అర్హులను రాత పరీక్ష ద్వారా తీసుకుంటాం. మొత్తం ఆరువేల మంది వరకు ఉన్నట్లు అంచనా. కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్బన్ ప్రాంతాలకు 1.13 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి వారినుంచి స్పష్టత రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే ఇళ్లపై కేంద్రం ఇచ్చే లోగోను ఏర్పాటుచేస్తాం. జీవో-59 భూ క్రమబద్ధీకరణ కింద రాష్ట్రవ్యాప్తంగా ఖరీదైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించారు. అలాంటి వాటిని గుర్తించి ఇప్పటికే నిలుపుదల చేశాం. పెద్దలు ఆక్రమించుకున్న ఎసైన్డ్ భూములను మాత్రమే పేదలకు పంచుతామని గతంలో చెప్పాం. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మిగిలిన పనులను టీబీఎం ద్వారా కాకుండా మాన్యువల్‌గా చేయాల్సి ఉంటుంది" అని మంత్రి పేర్కొన్నారు.

అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 24:(వార్త మిర్రర్) నారాయణపురం గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవలె మరణించగా నేడు వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మృతుని కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి,ఉప్పల శ్రీను,చిలువేరు శంకర్,చింతకింది ఉషా,శికిలమెట్ల ప్రభాకర్, బొమ్మగొని రమేష్,ఏరోళ్ళ లింగస్వామి,పేరా రమేష్, ఏరోళ్ళ రాములు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 24 :(వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన దోసర్ల కుమార్ కు 26 వేల సీఎం అండ్ రిలీఫ్ ఫండ్ చెక్కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సుతో లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేశ రెండవ రాజధానిగా హైదరాబాద్ ను ప్రొ. కోదండరాం అడ్డుకోవడం అంటే అంబేద్కర్ ను అవమానిచడమే

దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ.డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్ వార్త మిర్రర్ మార్చి 24...దేశ రెండవ రాజధానిగా హైదరాబాద్ కాకుండా అడ్డుకుంటామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి ప్రకటించడం అంటే అంబేద్కర్ ను అవమాని%శీ%చడమేనని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ.డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. జేఏసీ కార్యాలయంలో కో చైర్మన్ లు సుంకే సంపత్ శంకర్లతో కలిసి ఏర్పాటు విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కంటే హైదరాబాద్ దేశ రెండో రాజధానిగా ఐతే 100 రేట్లు అధికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అయన అన్నారు. ఈ విషయం లో బహిరంగ చర్చకు తాను సిద్ధమని చిత్తశుద్ధి ఉంటే నా సవాల్ ను ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి స్వీకరిచాలని సవాల్ విసిరారు.

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై ఓయూ పీఎస్ లో ఫిర్యాదు

సికింద్రాబాద్, వార్త మార్చి 24.... కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సోమవారం పిర్యాదు చేయడం జరిగింది. కేసీఆర్ పైన అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నా బండి సంజయ్ ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే నిరూపించాలని బిఆర్ఎస్వి నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నది మీరే కదా ప్రస్తుతం ఉన్నది మీ ప్రభుత్వమే కనుక మీరే నిజానిజాలు ఏందో ఎంక్వయిరీ చేసి తెలంగాణ ప్రజలకు తేల్చి చెప్పాలన్నారు. లేదా కేంద్ర మంత్రి బండి సంజయ్ ముక్కు నేలకు రాసి కేసిఆర్ కు క్షమాపణలు చెప్పాలన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ ని క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేసి పార్టీ నుండి తొలగించాల్సిందిగా ప్రధానమంత్రి మోదీని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ సెక్రటేరియట్ కార్యాలయం బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా స్పీకర్ కార్యాలయాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్,బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, కాటం శివ కొంపల్లి నరేష్,శీను నాయక్, కోదాటి నాగేంద్రరావు,బల్లెం అవినాష్, సాయి గౌడ్, సంజు, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం జరుగుతే సహించేది లేదు.

- ముఖ్యఅతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్

కల్వకుర్తి మార్చ్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి బీజేపి పట్టణ అధ్యక్షులు బాబి దేవ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరుగుతే సహించేది లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు తో పాటు బీసీలకు ఇచ్చిన హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని గొప్పలు పలికారు.బీసీల వాటా ప్రకారం 2.96 లక్షల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం వాటా రావాలి. కానీ ఈ వాటా 11 వేల కోట్లకు తగ్గించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు బీసీ సంఘాల,ఓబీసీల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.11వేల కోట్లతో సరి చేయడం కాదని 2.96 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో బీసీలకు మీ మాట ప్రకారం 42 శాతం అంటే లక్ష 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం లేకపోతే మేము పోరాటం ద్వారా బీసీలకు అండగా నిలబడతామని హెచ్చరించారు. బీసీలకు మీరు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ని అసెంబ్లీలో తూతు మంత్రంగా బిల్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వం పైకి తోసి మీరు చేతులు దులుపుకున్నట్టుగా మాకు అర్థమవుతుంది మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాంరాబోయే స్థానిక ఎలక్షన్ లో బీసీలు అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా రాకుండా బిసి సంఘాలు అన్నీ కూడా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.బీసీ సబ్ ప్లాన్ లో భాగంగా జ్యోతిరావు పూలే పేరుతో ప్రతి సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు ఇస్తామన్నారు.ఆ మాట ఎక్కడకు పోయిందని పునరాలోచన చేసుకోవాలని అన్నారు.బీసీ డిక్లరేషన్ అమలు చేసి జ్యోతిరావు బాయ్ పూలే పేరు పెట్టి

అన్నమాట నిలబెట్టుకోవాలని,అదే విధంగా గత ప్రభుత్వం గొర్రె కాపరులను చాలా మోసం చేసిందని డిడి కట్టించుకోని గొల్ల కురుమలను పెద్ద ఎత్తున దగా చేశారని మీరు ఇచ్చిన మాట ప్రకారం గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలలో విద్యార్థులు సౌకర్యాలు లేదా దీనస్థితిలో ఉన్నారని కనీసం ఎమ్మెల్యేలు ఎంపీలు అక్కడికి వెళ్లి సందర్శించాలని సౌకర్యాల, స్థితిగతులు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చందు ముదిరాజ్, బీజేవైఎం జిల్లాజనరల్ సెక్రటరీ ధన్నోజు నరేష్ చారి, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు పుట్ట చంద్రశేఖర్, నాప శివ, అరవింద్ రెడ్డి, చింటూ, చారి, తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ స్కూల్లో.. అప్పుడే మొదలైన వసూళ్లు

- అకాడమీ ఇయర్ పూర్తి కాకుండానే ఇబ్బడి ముబ్బడిగా అడ్మిషన్లు
- ఇప్పుడు అడ్మిషన్లు తీసుకుంటే రిబేటు
- అకాడమీ ఇయర్ మొదలయితే ఫీజులు పెరగొచ్చు
- ప్రైవేట్ స్కూల్లో కానరానీ కనీస సౌకర్యాలు
- కల్వకుర్తి ప్రైవేట్ స్కూల్లో దోపిడీకి అడ్డు అదుపు లేదా
- శిక్షణ పొందని అధ్యాపకులే ఎక్కువ
- ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల నియంత్రణ కరువు

కల్వకుర్తి మార్చ్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-ప్రైవేట్ స్కూల్లో అప్పుడే అడ్మిషన్ల దుకాణాలు తెరిచాయి. ఇంకా ఈ అకాడమీ ఇయర్ పూర్తికానే లేదు ఇప్పుడే పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రైమరీ స్కూళ్ల పరీక్షలు పూర్తి కానే లేదు.ఫలితాలు ప్రకటించనే లేదు.వేసవి సెలవులు ఇవ్వనేలేదు. కానీ కొత్త అకాడమీ ఇయర్ అడ్మిషన్లు మాత్రం జోరుగా సాగుతున్నాయి.ఆలోచించిన ఆశా భంగం అన్నట్లు సీట్లు అయిపోతున్నాయి అంటూ ప్రచారం సాగిస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్ల నుంచి చిన్న స్కూల్ లో పరీక్షల కోలాహలం కన్నా అడ్మిషన్ల హడావిడే ఎక్కువగా కనిపిస్తుంది.గతంలో కొత్త అకాడమీ ఇయర్ మొదలైన తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ సాగేది. కొంతకాలానికి వేసవి సెలవుల్లో అడ్మిషన్ల సాగించేవారు. కానీ ఇప్పుడు మాత్రం ఏకంగా ఫిబ్రవరి మార్చ్ లోనే స్కూల్లో ముందు ఫ్లెక్సీలు, కరపత్రాలు, ప్రకటనలు, ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రుల బలహీనత ఆసరాగా చేసుకుని పుస్తకాలు, యూనిఫామ్, షూజులు, టై బెల్టు వివిధ రకాల వస్తువులు అడ్మిషన్ నాడే అంటగడుతున్నారు.ఇంత దుర్మార్గం గతంలో పెద్దగా కనిపించేది కాదు.ఇప్పుడు కల్వకుర్తిలోని కార్పోరేట్ స్కూల్స్ మొదలుకొని ప్రైమరీ స్కూల్ లతో సహ మండలంలోని వివిధ గ్రామాలలో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. చదువుల పేరుతో పేద ప్రజల బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు.పెద్ద పెద్ద స్కూల్లకు దీటుగా ఫీజులు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు.మౌనిక సదుపాయాల కల్పన లో మాత్రం వెనుకబడి ఉంటున్నాయి. నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. విద్య హక్కు చట్టాన్ని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం అలసత్వం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. కనీస సౌకర్యాలు లేని స్కూల్లో ఎన్నో ఉన్నాయి. ఇరుకైన గదులు, కనీసం ఆట స్థలం కూడా లేకుండా ఉన్నాయి.

శిక్షణ పొందని ఉపాధ్యాయులే ఎక్కువ

ఇక బోధన విషయానికి వస్తే నిపుణులైన అధ్యాపకులు ఎక్కడా కనిపించరు. అరాకోర



చదువులు చదివిన వాళ్లే ఎక్కువగా కనిపిస్తారు.ఒక స్కూల్లో ఉపాధ్యాయుడి నియామకం జరగాలంటే కనీస అర్హతలు నిర్ధారించాల్సి ఉంటుంది. ప్రైమరీ స్కూలు అయితే కచ్చితంగా టిటిసి చేసి ఉండాలి. హై స్కూల్ అయితే బీఈడీ పూర్తి చేసి టెట్ కూడా పాస్ అయి ఉండాలి. ఎందుకంటే టీచర్ అనగానే పాఠాలు చెప్పడం వస్తే మాత్రమే సరిపోదు.. టీచర్ అంటే కనీసం అర్థం అవగాహన లేని వాళ్ళు స్కూల్లో ఏర్పాటు చేస్తున్నారు. ట్రైనింగ్ టీచర్ అయితే బిఈడి,టిటిసిలో విద్యార్థుల మానసిక పరిస్థితులను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయిస్తారు. విద్యార్థుల మానసిక సామర్థ్యాలపై పూర్తి ట్రైనింగ్ టీచర్ అవగాహనతో ఉంటారు. చైల్డ్ మెథడాలజీ పై పట్టు ఉన్నవారై ఉంటారు. సైకాలజీ చదువుకొని ఉంటారు. ఏ విద్యార్థికి ఎలా పాఠం చెబితే అర్థం చేసుకోగలరన్న దానిపై పూర్తి జ్ఞానంతో ఉంటారు. అంతేగాని స్కూళ్లను బంధర దొడ్డిలా మార్చి గుంపంతటికి ఒకే విధంగా పాఠం చెబితే అర్థం చేసుకోలేరు. ఒత్తిడిని తట్టుకోలేని పిల్లలకి ఎలా పాఠం చెప్పాలి ఎలాంటి అవగాహనతో బోధించాలన్నది కేవలం ట్రైనింగ్ టీచర్లకు మాత్రమే తెలుస్తుంది. చాలామంది పిల్లలు ఎంతో సున్నితంగా ఉంటారు. అలాంటి వారికి అర్థమయ్యే తరహాలో సబ్జెక్టు పై శిక్షణా పొందిన అధ్యాపకులకే సాధ్యమవుతుంది.కానీ అధికారుల పర్యవేక్షణ అసలే లేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారో లేదో వేచి చూడాలి.

ప్రజావాణిలో 6 ఫిర్యాదులు

మిర్యాలగూడ , మార్చి 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు ఆరు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్లుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.

వనస్థలిపురం భాష్యం స్కూల్లో కల్చరల్ డే వేడుకలు

ఎల్బీనగర్,24 మార్చి :వనస్థలిపురం భాష్యం స్కూల్ కల్చరల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతలకుంట లోని పల్లవి గార్డెన్లో సోమవారం నిర్వహించిన ఈ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఎంతగానో అలరింపజేశాయి. ఎకాడమిక్ ప్రథమ, ద్వితీయ, అటెండెన్స్ లో ప్రథమ ద్వితీయ స్థానములో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జడ్ ఈ వో అంకంరావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రానున్న అకాడమిక్ సంవత్సరానికి నాయకులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్ ఈవో అంకమ్మరావు, హై స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత హాజరై ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సీఈవో చైతన్యలు ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

హయత్ నగర్ బచ్ పన్ పాఠశాల లో ఘనంగా 9వ వార్షికోత్సవం

ఆకట్టుకున్న సెల్ఫ్ డిఫెన్స్ ఆత్మరక్షణ కుంగ్ ఫ్ మార్షల్ ప్రదర్శన

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

హయత్ నగర్ సామ శ్రీనివాసరెడ్డి కన్వెన్షన్ హాల్ లో బచ్ పన్ పాఠశాల 9 వ వార్షికోత్సవం ఘనంగా జరుపోకోవడం జరిగినది , ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆట పాటలతో అలరించడం జరిగినది, మరియు రైతు వేషధారణలో రైతు యొక్క విలువలను కళ్ళకు కట్టినట్టుగా విద్యార్థులు చూపించారు దేశానికి వెన్నుముక రైతు అని తెలియజేయడం అదేవిధంగా విద్యార్థిని,విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్, ఆరోగ్యం, ఆత్మ రక్షణ కుంగ్ ఫ్ మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యను కూడా బోధించడం జరుగుతుందని, ఈ 9 వ వార్షికోత్సవంలో కుంగ్ ఫ్ మార్షల్ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ కొమిరెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది . డైరెక్టర్ కొమిరెల్లి సంధ్యా రాణి,కౌన్సిలర్ ఆవుల అనురాధ దేవి, శ్వేతా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

ఎన్జీవోస్ కాలనీ మెయిన్ రోడ్ లో రేర్ ఫుట్వేర్ సెంటర్ (చెప్పుల దుకాణం) ను ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి

ఎల్బీనగర్'24 మార్చి:బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ ప్రధాన రహదారిలో కొత్తగా ఏర్పాటుచేసి రేర్ ఫుట్వేర్ సెంటర్ (చెప్పుల దుకాణం) ని సెంటర్ను ముఖ్య అతిథులుగా హాజరై బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రేర్ ఫుట్వేర్ సెంటర్ యజమానులు కిషోర్, సంధ్య, తేజ, పవన్ లతో పాటు స్థానిక నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మూర్తి, వైదేహి నగర్ నార్త్ ఎక్టెన్షన్ కాలనీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్లెట్ల బిక్షపతి త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలి- బద్దుల శ్రీధర్ యాదవ్

నర్సింగ్ సాగర్ ను పరామర్శించిన వార్త మిర్రర్ బృందం

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఆయుర్వేదిక్ యునాని క్లినిక్ లో స్వీపర్ గా పనిచేస్తున్న కల్లెట్ల బిక్షపతి సగర వారం రోజుల క్రితం గుండెపోటు రావడంతో కామినేని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకున్న వార్త మిర్రర్ ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్ కామినేని హాస్పిటల్ కి వెళ్లి తన కుమారుడు. మిత్రుడు కల్లెట్ల నర్సింగ్ సాగర్ ను పరామర్శించి, కల్లెట్ల బిక్షపతికి మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ తన మిత్రుని పరామర్శించారు

అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచుల పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేయాలి

తెలంగాణ సర్పంచుల సంఘం జెంట్ యాక్షన్ కమిటీ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ హైదరాబాదులోని బంజర హిల్స్ రోడ్ నెంబర్ 12 మినిస్టర్ కోటర్స్ లో రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లుల గురించి రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ వారు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో మా సర్పంచుల పెండింగ్ బిల్లుల మీద ప్రభుత్వం ఎస్ ఎఫ్ సి స్టేట్ ఫైనాన్స్ నుంచి నిధులు విడుదల చేయాలని స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని కోరడం జరిగింది రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు. చాలా కుటుంబాలు చిన్నాభిన్నమై రోడ్డున పడ్డాయి ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి రావాల్సిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, సహాయ కార్యదర్శి లు మేడబోయిన గణేష్ ,బొడ్డు నరసింహులు యాదవ్, రాష్ట్ర నాయకులు హేమలత అరవింద్ రెడ్డి, బస్వాపురం స్వప్న అంజయ్య గౌడ్, గంగాపురం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక సహాయం

చింతకింది రాములు మృతి చెందడం బాధాకరం-రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవలె మరణించగా నేడు వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మృతుని కుటుంబానికి 5000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల శ్రీను,చిలువేరు శంకర్,చింతకింది ఉషా,శికిలమెట్ల ప్రభాకర్, బొమ్మగొని రమేష్,ఏరోళ్ళ లింగస్వామి,పేరా రమేష్, ఏరోళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు

తాటికోల్ గ్రామంలో సాండ్ టాక్స్ ని నిలిపివేయాలని కలెక్టర్ కి వినతిపత్రం

స్పందించిన మైనింగ్ ఏ డి, వెంటనే నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ

దేవరకొండ మార్చి 24 వార్త మిర్రర్ :తాటికొల్ గ్రామంలో సండ్ టాక్స్ ని నిలిపివేయాలని గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు... వినతిపత్రం పరిశీలించి టి ఎస్ ఎం డి నల్లగొండ ఏడి జాకోబ్ వెంటనే స్పందించి సండ్ టాక్స్ ని నిలిపివేయాలని ఉత్తర్వులు జరిచేశారు..ఈ సందర్భంగా ఏ డి జాకోబ్ దరఖాస్తుదారులతో మాట్లాడారు.. అక్రమ ఇసుకను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలదేనని అన్నారు.. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాటికొల్ గ్రామ సహజవనరు అయిన ఇసుకను ప్రభుత్వం వారు సాండ్ టాక్స్ కు అనుమతి ఇవ్వడం జరిగినది. ఇట్టి ఇసుకను తీయడం వలన భూగర్భజలాలు తగ్గి త్రాగునీరు, సాగునీరు కొరత ఏర్పడుతుంది. గ్రామములో సుమారు ఏడు వేల జనాభా కలదు. ఈ జనాభాలో దాదాపు 1000 మంది వాగులో ఉన్న బోర్ వాటర్ ద్వారా 500 ఎకరాలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అదేవిదముగా వాగులో వున్నా ఎనిమిది బోర్ల ద్వారా గ్రామ ప్రజలు త్రాగడానికి, ఇతర అవసరాలకు నీటిని పొందుతున్నాము. %ఖుఅ ఖుఇ% ఆన్ లైన్ చేయడం ద్వారా త్రాగునీటికి కొరత ఏర్పడుతుంది. గతంలో కూడా ఇలాంటివి చేయగా తమరికి ఫిర్యాదు చేసినాము. ఫిర్యాదును పరిశీలించి, ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని ఆర్డర్ చేసి ఉన్నారు. ప్రస్తుతం మరల సాండ్ టాక్స ఆన్ లైన్ ను వెబ్ సైట్ నందు పొందు పరచడం జరిగినది. ఇట్టి విషయము గ్రామస్తులకు గాని, గ్రామ పంచాయితీకి గాని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామ కార్యదర్శి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగినది. ఇసుక ఆన్లైన్ కావడం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి, త్రాగునీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకొని కరువు పరిస్థితులు ఏర్పడడం జరుగుతుంది.. ఈ సందర్భంగా మా అభ్యర్థనను స్వీకరించి వెంటనే సాండ్ టాక్స్ ను రద్దు చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరుపాకుల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, జూలూరు రేణు గౌడ్,బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు,దమ్మోజు కనకచారి,పల్స కాటం గౌడ్,పాలకూర్ల బాలయ్య,ఎరుకల బాలరాజ్, ఎరుకల అశోక్, మరుపాకుల సురేష్,హన్మంత్ మధు,జూలూరు ఆంజనేయులు,జూలూరు ముత్యాలు, జూలూరు ధనరాజ్, పల్స అంజి,జూలూరు రాకేష్,గిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా డిసిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు

జిల్లాలో మాదకద్రవ్యాలు కల్తీని నివారించాలి-భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా వచ్చిన డీసీపీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అక్షాన్ష్ యాదవ్ ని మర్యాదపూర్వంగా కలిసి సన్మానించిన, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను సమన్యాయం చేయాలని, మాదకద్రవ్యాలు, కల్తీ నీ నివారించాలని, జిల్లాలోని మోడల్ స్కూల్ వద్ద సాయంత్రం వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ స్టేషన్లో సత్వారా న్యాయం జరిగే విధంగా చూడాలని మరియూ జిల్లాలోని వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్, సమూదర్ నాయక్,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను స్వాగతించి సన్మానించిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ , మార్చి 24:- (వార్త మిర్రర్) ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.శంకర్ నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటిను సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎంఎల్సి కె.శంకర్ నాయక్ ను స్వాగతం పలికి పూల మొక్క, సంత్ సేవలాల్ చిత్ర పటం, శాలువాతో సన్మానించారు. వారితో పాటు డిఏఓ శ్రీనివాసశర్మ, తహశీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, పుష్పలత, సురేష్, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఇఓలు బాలాజీనాయక్, బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జమాల్ సన్మానించారు.

ఆస్తి పన్ను బకాయి దారులకు రెడ్ నోటీసులు, పలు షాపులు, ఇనిస్ట్యూట్ లకు సీలు

నోటీసులకు భయపడి పన్ను చెల్లిస్తున్న పలువురు

మిర్యాలగూడ, మార్చి 24:-(వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఆస్తి పన్నుల వసూలు కార్యక్రమం రోజుకో వింతలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తండ్రి పేర ఉన్న ఇంటి నెంబర్ 6-319/ఎ రూ. 89,000లు బకాయి ఉన్నారని రెడ్ నోటీసు ఇచ్చేందుకు మునిసిపల్ సిబ్బంది వెళ్లగా తీసుకోవడానికి నిరాకరించడంతో ఇంటి గోడకు అతికించి వెళ్లారు. అదేవిధంగా గత రెండు నెలలుగా పాత బకాయి చెల్లించాలని మౌఖికంగా, రెడ్ నోటీసులు స్పందించని మినామహిళా ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఇంజనీరింగ్ కాలేజీ)కార్యాలయానికి మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి సమక్షంలో తాళాలు వేసి సీలు వేశారు. ఇన్స్టిట్యూట్ సుమారు రూ. 8,42,825లు బకాయి ఉన్నారు. షాబునగర్ లో రూ. 89,200లు బకాయి ఉన్న షాపుకు రెడ్ నోటీసు ఇచ్చారు. టీఎన్జిఒస్ దుకాణ సముదాయానికి తాళాలు వేశారు. ఇదిలా ఉండగా విశ్వనాథ లాడ్జి యాజమాన్యం రూ. 2,44,962లు, డాక్టర్ భోకరే నాగేందర్ ఆసుపత్రి బకాయి రూ. 2,53,529లు చెల్లించారు. బిసి జెఎసి నేత మారం శ్రీనివాస్ ఆస్తి పన్ను మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు చెల్లించారు. అదేవిధంగా శివాని స్కూల్ రూ. 2,61,854లు చెలించారు. అదేవిధంగా అందరు చెల్లించి పట్టణ అభివృద్ధికి తొడ్పాడాలని కోరారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 24:(వార్త మిర్రర్) నారాయణపురం మండలం వెంకమ్ బావి తండా లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది.ఈ యొక్క సిసి రోడ్ల నిర్మాణం పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,గారు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్ పొనుగోతు బాలు నాయక్,వెంకం బావి గ్రామ శాఖ అధ్యక్షులు పొనుగోతు కృష్ణ నాయక్, నారాయణపురం ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, చిలువేరు శంకర్,రిపోర్టర్ సింగం కృష్ణ,వడ్డ్ శంకర్,మాజీ సర్పంచ్ శుక్రు నాయక్,పనుగోతు సుదీప్,జాట్రోతు రాజు,జగ్రామ్,రమేష్,పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలవరం

సంస్థాన్ నారాయణపురం మార్చి 24 :(వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జరీనా సుల్తానా కు ముఖ్యమంత్రి సహాయనిది నుండి 50,000 రూపాయలుచెక్కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైనది. ఈ యొక్క చెక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి చేతుల మీదుగాలబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కత్తుల లక్ష్మయ్య, నోముల మాధవరెడ్డి, రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు, నాతి లక్ష్మణ్, మహ్మద్ ముస్తఫా ఖాన్, మారగోని శంకర్ గౌడ్,ఎండీ షరీఫ్,ఎండీ అర్షద్,ఎండీ ఫయాజ్ ఆలీ ఖాన్,ఎండీ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమోదించాలి

దేవరకొండ మార్చి 24 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేస్తూ న్యాయవాది ఇజ్రాయేల్ పై దాడి చేసి చంపిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని డైమండ్ చేస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసిన దేవరకొండ బార్ న్యాయవాదులు.అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ అడ్వాకెట్ ప్రొటాక్షన్ యాక్ట్ ను వెంటనే అసెంబ్లీలో అమోధించి న్యాయవాదులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. న్యాయాన్ని రక్షించే న్యాయవాదులను ఇలా దారుణంగా హత్య చెయ్యడం వ్యాయవ్యవస్థకే మంచిది కాదని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి న్యాయవాదులకు రక్షణ కలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిమ్మికంటి రామశంకర్,గట్టు ఇంద్రవరప్రసాద్, మాడెం రాములు, మహమ్మద్ ముస్తాక్,దుర్గ,రవి,ఎర్ర కృష్ణ, కొమ్ము రాజశేఖర్,వస్కుల శ్రీనివాస్,కోరే కిషన్,మంటిపల్లి యాదయ్య,బొడ్డు ఆంజనేయులు,జాటావత్ రమేష్, రాజ్ కుమార్,లత పాల్గొన్నారు.

42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై ఐక్య కూటమి ఆవిర్భావం

ఐక్య కూటమి కన్వీనర్ గా దాసు సురేశ్ నియామకం

అవసరమైతే ఢిల్లీ గల్లీల్లో కూడా పోరాటాలకు దిగుతాం. ముక్తకంఠంతో నినదించిన బీసీ నాయకులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ ఐక్య కూటమి ఆవిర్భవించింది. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ను ఐక్య కూటమి కన్వీనర్ గా ఎన్నుకున్నారు. త్వరలో పౌర సమాజంలో కీలకమైన వ్యక్తులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కూటమి నిర్ణయించింది.బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ అధ్యక్షతన హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పౌర సమాజంలో కీలకమైన ప్రొఫెసర్లు, విద్యావంతులు, విద్యార్థులు, లాయర్లు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రధాన పార్టీల లోని బీసీ నేతలు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అవసరమైతే ఢిల్లీ గల్లీలో పోరాటం చేస్తామని బీసీ సమాజం ముక్తకంఠంతో నినదించింది. 42 శాతం రిజర్వేషన్ల సాధన ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేష్ మాట్లాడుతూ...బీసీ సమాజం ఒకే వేదికపైకి రావాలసిన అవసరముందన్నారు.రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలు చేయడానికి న్యాయ కోవిదులు, రాజకీయ నాయకులతో నిరంతర విస్తృత సమావేశాలు నిర్వహిస్తామన్నారు .రిజర్వేషన్లు అమలయ్యే వరకు రాష్ట్రంలో, కేంద్రంలో పోరాటాలను తీవ్రతరం చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో బీసీల సాధికారత కోసం శ్రమిస్తున్న విద్యార్థి నాయకుల, మహిళా నాయకురాళ్ల, సామాజిక కార్యకర్తల, మేధావుల, న్యాయవాదుల, జర్నలిస్టుల శక్తిని ఏకీకరణ చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. బీసీలలో అంతర్గత సమన్వయాన్ని పెంచడంతో పాటు దళితులు, మైనారిటీలు, గిరిజనుల సహకారాన్ని సైతం కూడగట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ముందుకు కొనసాగుతామని చెప్పారు. రాజకీయ పార్టీలకు బీసీ ఓట్లపై అనివార్యతను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని మోడీకి బీసీలపై ప్రేమ ఉంటే దేశంలో కులగణన నిర్వహించి బీసీల లెక్కలు తేల్చాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సంపదను సృష్టించడంలో ముందున్న బీసీలకు సంపదలో సమాన వాటాను కల్పించాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో పాస్ అయి చట్టభద్దత దిశగా తొలి అడుగు పడిందని, కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధి నుంచి కేంద్ర%శీ% కోర్టులోకి వెళ్ళిందని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్, ఎమ్మెల్సీ లు మధుసూదనా చారి, అద్దంకి దయాకర్, బిజెపి బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బహుజన ముక్తి పార్టీ జాతీయ దాసు రామ్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ విట్టల్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజ్ తదితరులు హాజరయ్యారు.

6 గ్యారంటీల అమలులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్).. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆరోపించారుసోమవారం సిపిఎం పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో నల్గొండ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు 6 గ్యారంటీ ల పేరుతో పథకాలు వాగ్దానాలు చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదని అన్నారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ప్రశ్నించారు పటుల పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలసలు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో సిపిఎం పలు బృందాలుగా వార్డుల లో సర్వే చేసిన సందర్భంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి స్వాధీనపరచాలని డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో విలీన పంచాయితీలలో మరియు పానగల్లు

పెద్ద బండ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం లేదని వార్డు కార్యాలయాలకు వెళ్లడానికి లింకు రోడ్లు లేవని నేటికీ కొన్ని ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పట్టణంలో కతాల గూడెం పెద్దబండ పానగల్లు చర్లపల్లి తదితర స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు లేక ఆక్రమణలకు గురవుతున్నాయని వాటికి వెంటనే ప్రహరీ గోడలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ సూపరిండెంట్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది.పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ , దండెంపల్లి సరోజ, మైల యాదయ్య, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ ,భూతం అరుణ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, ఆకిటి లింగమ్మ, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యులు మిరియాల శ్రీవాణి ,సునీత, ఎల్లమ్మ నాగరాజు శ్రీను కుమార్ నరసమ్మ లక్ష్మమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఘనంగా శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 24చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో నేడు ఘనంగా శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం తెలిపారు. మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక మరియు సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం ధ్వజారోహణం మరియు హోమం కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించామని అన్నారు. మంగళవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం ఉంటుందని 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, సాయంత్రము 4 గంటలకు రథోత్సవము రాత్రి 8 గంటలకు మంత్రపుష్ప కార్యక్రమము స్వామివారికి నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, కోశాధికారి కానుగు శేఖర్, సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ , గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం బడుగు మాణిక్యం పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 24 :(వార్త మిర్రర్) నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీళ్లు లేక వరి చేనులు అన్ని ఎండిపోయినాయి కాబట్టి ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మండలంలోని పలు రైతుల వరి చేన్లను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలానికి ఎటువంటి సాగునీరు ప్రాజెక్టు లేదు కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అనాదిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ వస్తున్నారు కానీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పొట్టకొచ్చిన వరి చేన్లు ఎండిపోవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి రైతులందరూ తీవ్ర నష్టాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,ఎండిపోయిన వరి పంటకు ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురై రైతులు నష్టాలపాలు కాకుండా సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావాల్సిన బాధ్యత ఈ జిల్లా మంత్రులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి మీద ఉన్నదని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ ప్రభుత్వము పట్టించుకొని వరి

పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే మండలంలోని రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్, జిల్లా నాయకులు వంగరి రఘు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గవ్వల ఆంజనేయులు బద్దం బాలరాజ్ గౌడ్, కొమిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు

శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు యేకుల రాజారావు

దేవరకొండ మార్చి 24 వార్త మిర్రర్ :ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ను మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు మరియు నల్గొండ జిల్లా నాయకులు కలిసి బడుగు బలహీన వర్గాల నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వారిని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, జిల్లా కన్వీనర్ అంకురి శివ, కాంగ్రెస్ నాయకులు నంది వెంకటయ్య, చంద్రమౌళి, యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, ఎర్ర వెంకటయ్య , మురళి తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి

ముఖ్యాతిథిగా హాజరైన.సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..(సంగిశెట్టి ధనుంజయ్ నేత) ..మార్చి : 24 ...

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాధర్ గుల్ అంబేద్కర్ నగర్ లో కర్రె నరసింహ జయరాధ దంపతుల నూతన గృహప్రవేశానికి ముఖ్యాతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డిసత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి నరసింహ కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రామీణ వైద్యులకు అధికారికంగా గుర్తింపు కల్పించేలా శిక్షణ అందించాలి

కోవిడ్ లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 24

వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్ఎంపి, పి.ఎం.పి లకు ఆట%శీ%కం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్, తలారి రాజేష్, పొన్నం శ్రీకాంత్, షాకీర్, ఆంజనేయులు, మురళి, రాజేష్, గుమ్మడి సంతోష్, అశోక్, ఆర్.ఎం.పి, పిఎంపీల మండల అధ్యక్షులు చెలిమెల మల్లేష్, ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను పోలీసులు ముందస్తు అరెస్టు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 24

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రుణమాఫీ,పసుపు కు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, సూతరి తిరుపతి, బోడగం రాజు, జిల్లాల గంగారెడ్డి, నీలి తిరుపతి, ఓజ్జెల నరేష్, కల్లెడ అశోక్, కుర్మా రాము రైతులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది.